# EAM’s visit to Japan 6-7 October, 2020

September 29, 2020

## విదేశీ వ్యవహారాల మంత్రి(ఈఏఎం) జపాన్ పర్యటన 6-7 అక్టోబర్, 2020

సెప్టెంబర్ 29, 2020

జపాన్ విదేశాంగ మంత్రితో ద్వైపాక్షిక సంప్రదింపులు జరిపేందుకు 6-7 అక్టోబర్, 2020 నుంచి విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ జపాన్, టోక్యోలో పర్యటించనున్నారు. ద్వైపాక్షిక మరియు పరస్పర ప్రయోజనాలున్న ప్రాంతీయ అంశాలపై ఇరు మంత్రులు చర్చలు జరిపే అవకాశం ఉంది.

ఈ పర్యటన సందర్భంగా, 6 అక్టోబర్, 2020న భారత్-ఆస్ట్రేలియా-జపాన్-అమెరికా రెండో విడత మంత్రుల సమావేశంలో కూడా విదేశీ వ్యవహారాల మంత్రి పాల్గొననున్నారు. ఈ భేటీలో ఆయా దేశాల విదేశాంగ మంత్రులు పాల్గొంటారు.

కోవిడ్-19 తదనంతరం అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు మరియు ఈ మహమ్మారి కారణంగా తలెత్తుతున్న రకరకాల సవాళ్లను ఎదుర్కోవడానికి సహకారాత్మక చర్యల అవసరంపై విదేశాంగ మంత్రులు చర్చించనున్నారు. అదేవిధంగా వారు ప్రాంతీయ అంశాలను చర్చించడంతో పాటు ఇండో-పసిఫిక్‌ను స్వేచ్ఛాయుత, బహిరంగ మరియు సమ్మిళితంగా కొనసాగించడం యొక్క ఆవశ్యకతను సమిష్టిగా ఉద్ఘాటించనున్నారు.

విదేశీ వ్యవహారాల మంత్రి తన జపాన్ పర్యటన సందర్భంగా ఆస్ట్రేలియా మరియు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా విదేశాంగ మంత్రులతో కూడా ద్వైపాక్షిక సంప్రదింపులు జరపనున్నారు.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 29, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.